www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 7, మార్చి 2025 పేజీలు: 04

# వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వర్తించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్
- పేదప్రజలకు తక్కువ ఫీజుతో వైద్యం అందించడమే మా లక్ష్యం
- డాక్టర్ బచ్చు చందు కృష్ణ

3



# ఎస్ఎల్‌బిసిలో చిక్కుకున్న వారిని గుర్తించడానికి కేరళ నుంచి కెడావర్ డాగ్స్




## ఐఐటీ నిపుణుల బృందంతో టన్నెల్‌లోకి వెళ్లిన సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

- పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ సహాయక బృందాలకు దిశా నిర్దేశం చేస్తున్న డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్





**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఆర్.భారత్)-మార్చి 6:** నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుంచి

# లే అవుట్ రెగ్యులరైజేషన్ చేసుకోండి

## ప్రభుత్వం ఇచ్చిన 25 శాతం రాయితీని పొందండి




**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 6:**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్** ఆదేశానుసారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా డిపిఆర్ఓ పసునూరి రాజేంద్ర ప్రసాద్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ మాట్లాడుతూ..లేఅవుట్ రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి పదివేల మూడు వందల దరఖాస్తులు వచ్చాయని అందులో 4728 మంది పేమెంట్స్ కు అప్రూవల్ మిగతా 2లో..








# ఎస్ఎల్‌బిసిలో చిక్కుకున్న వారిని గుర్తించడానికి కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్

(మొదటిపేజీ తరువాయి..)

ప్రత్యేకంగా క్యడవర్ డాగ్స్ లను రప్పిస్తున్నట్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం టన్నెల్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఐ.ఐ.టి నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్.డి.ఆర్.ఎఫ్, అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఉదయం ఎన్.డి.ఆర్.ఎఫ్, సింగరేణి, ఐ.ఐ.టి నిపుణులతో పాటు సైనిక అధికారులు టన్నెల్ లోపలికి వెళ్ళారు. ఒక చివర నుంచి మట్టిని తీసి ఎక్సలెటర్ పై వేస్తూ నీటిని మరో వైపు దారి మళ్లీస్తూ ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి సిబ్బంది తోపాటు యాంత్రిక సహకారం తీసుకుంటూ మనుషులు బురదను బయటికి తరలించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మధ్యాహ్నం వరకు టన్నెల్ కు డాగ్స్ చేరుకుంటాయని తెలిపారు. టన్నెల్ లోపల పనిచేసేవారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. అధికారులు, సింగరేణి అధికారులు, ఐ.ఐ.టి నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



## లేఅవుట్ రెగ్యులరైజేషన్ చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి..)

చేసుకున్నారని 52 మంది ఫీజు చెల్లించి ప్రొసీడింగ్ లెటర్ తీసుకున్నారని అన్నారు. స్థిరాస్తి యజమానులు తమ రిజిస్ట్రేషన్ వేల్యూషన్ పై 14% చెల్లించి 25% ప్రభుత్వ ఇచ్చిన మినహాయింపు రాయితీతో తమ ప్లాటును కానీ స్థిరాస్తిని కానీ రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చిందని వారు అన్నారు. 4728 మంది ఎల్ఆర్ఎస్ చెల్లించి ప్రభుత్వ రాయితీని పొంది ఆమోద పత్రం ప్రొసీడింగ్ లెటర్ తీసుకోవాలని కోరారు.ప్రతి ఒక్క స్థిరాస్తి ప్లాటు యజమానులు లేఅవుట్ రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో 31 మంది సిబ్బందిని నియమించామని దీనికి ఆఖరి తేదీగా మార్చి 31 ఆఖరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అంతేకాకుండా 2018 ...2020వ సంవత్సరంలో దాదాపు ఇరవై ఐదులక్షల మంది ఎల్ఆర్ఎస్ కోసం ఆన్లైన్లో,అర్జీ పెట్టుకోవడం జరిగింది.వారి భూములను ఎలాంటి వివాదాలు లేకుండా ఉండేందుకు వారు నిర్మించుకునే గృహాలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఎల్ఆర్ఎస్ ఉపయోగపడుతుందని సూచించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చిన 25% బంపర్ ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శా%శీ%తి కుమార్,మహబూబాబాద్ డిపిఆర్ఓ రాజేందర్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్,ఎల్ఆర్ఎస్ బాధితులు,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గోడ పత్రిక ఆవిష్కరణ

నేటి ఫోకస్‌న్యూస్ (స్టేట్ కోఆర్డినేటర్/భామిని రఘుపతి)–మార్చి 6:

గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేంద్ర ఆధ్వర్యంలో వారాసిగుడ చౌరస్తా లో సంఘంలో నూతనంగా చేరిన మహిళలతో గోడ పత్రిక ఆవిష్కరణ. బొమ్మ నరేంద్ర పద్మశాలి మాట్లాడుతూ 9 వ తేదీ, 2025 ఆదివారము రోజున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో పెద్ద ఎత్తున తరలిరావాలి, సభకు వచ్చేటటువంటి సంఘ సభ్యులకు టిఫిన్స్, చాయ్, మధ్యాహ్న భోజనము ఉంటుంది. అదేవిధంగా మహిళలకు స్వచ్ఛందంగా బస్సు సౌకర్యము ఉన్నది. సంఘం నుంచి 200 మంది ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారు. బొమ్మ నరేందర్ వారసిగూడ చౌరస్తా నుండి మొదలుకొని సైకిల్ యాత్ర, ప్రారంభించబడుచున్నది. అక్కడి నుండి మహమ్మద్ కూడా నుంచి వాసి గుట్ట మీదుగా ట్యాంక్బండ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజి విగ్రహము వద్ద నివాళులు, అర్పించి తదుపరి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వెళతారు.



# ఘనంగా అయన్స్ జన్మదిన వేడుకలు

### – ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 06

మండలం ఉప్పరగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపలు శ్యామ్ గారి మనవడు అయాన్స్ మొదటి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. చిరంజీవి అయాన్స్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు



మురళి గౌడ్ మండల ఇంచార్జి గంజి విజయ



పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఒరిగంటి సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచంధర్, గోపాల్ నాయక్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,సీనియర్ నాయకులు సాంకేపెల్లి రవీందర్ రెడ్డి,దుంపల అశోక్ వేముల వెంకన్న,యూత్ నాయకులు ముసుకు శోభన్, సుధాకర్,ముత్తినేని సోమన్న,సాట్ల యాకన్న,పంతుల్ నాయక్, సుధాకర్, మొరయ్య, తదితరులు, పాల్గొన్నారు.



# నాచారం లో బిజెపి విజయోత్సవాలు

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘన విజయాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రకాష్, బిజెపి నాయకులు రాజిరెడ్డి, రవికాంత్, అంజి, ప్రతాప్ రెడ్డి, అమర్ నాథ్, పువ్వాడ సత్యనారాయణ, రాఘవేంద్ర రెడ్డి, పాదం వెంకటేష్, బాలు, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, కృష్ణ, శేఖర్, రమేష్, శేఖర్ గుప్తా, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, నవీన్, నారాయణరెడ్డి, రాజు, మూల వెంకటేష్, దర్శనాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా... కరాటే శ్రీరామ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



బహుజనుల ముద్దుబిడ్డ, దళిత జాతి ఆణిముత్యం, దళితుల ఆశా జ్యోతి, నాచారం డివిజన్ వీరారెడ్డి నగర్ కు చెందిన కరాటే శ్రీరామ్ దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గా నియమితులయ్యారు. దళిత సంఘాల జేఏసీ సలహాదారులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కరాటే శ్రీరామ్ మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి దళిత జాతి బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ఉచిత గుండె పరీక్షల శిబిరం నిర్వహించిన లయన్స్ క్లబ్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 06

పట్టణ కేంద్రం లోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వరంగల్ మేడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె పరీక్షల శిబిరం లయన్స్ భవన్‌లో నిర్వహించారు. ఈ శిబిరంలో డా.షఫీ పిలిగిరి నేతృత్వంలో గుండె సంబంధిత పరీక్షలు ఉచితంగా అందించగా, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ..సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని విజ్ఞప్తి



చేశారు. అదే విధంగా,అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో దామర సరేష్ ఆర్థిక సహాయంతో డ్రమ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం, లయన్స్ ఏసీ ఫంక్షన్ హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి, డాక్టర్ కే.రాజేందర్



రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీదేవి, టి విశ్వేశ్వరరావు, అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి.రమేష్, బోనగిరి శంకర్, దామర సరేష్,రేగురి వెంకన్న,డాక్టర్ రామ్ నర్సయ్య, డాక్టర్ కిరణ్ కుమార్,కోనే ప్రభాకర్, నల్ల కృష్ణమూర్తి,ముడుపు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వర్తించాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్

### పేదప్రజలకు తక్కువ ఫీజుతో వైద్యం అందించడమే మా లక్ష్యం

### డాక్టర్ బచ్చు చందు కృష్ణ

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ మార్చి 06



ప్రజల ఆరోగ్యాలను కాపాడే వైద్యులు రోగులపాలిటీ దైవంతో సమానం కాబట్టి అలాంటి వైద్య వృత్తిని సేవా భావంతో నిర్వర్తించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు, గురువారం పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ముఖ్య క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై క్లినిక్ ను ప్రారంభించారు, అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ వైద్యులు గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులను గమనించి వైద్యం చేయాలని సూచించారు, అనంతరం డాక్టర్ బచ్చు చందు కృష్ణ మాట్లాడుతూ హనుమకొండ నందు గల ముత్య కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యజమాన్యంతో తొర్రూర్ లో ప్రజలకు అధునాతనమైన వైద్య సేవలు అందించుటకు ముత్య క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, పేద ప్రజలకు తక్కువ ఫీజుతో వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముత్య క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ, అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొంటూ తొర్రూర్ పట్టణ, మండల కేంద్రానికి సంబంధించిన ప్రజలు మా సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక.బచ్చు మురళీకృష్ణ. డాక్టర్ కిరణ్ కుమార్. డాక్టర్ సందీప్.విటల్ కృష్ణ. క్లినిక్ ఇంచార్జి లెగల వెంకటరెడ్డి. డి సి ఐ సి డాక్టర్ వింజమూరి సుధాకర్. డాక్టర్ సింధు.శ్రీనాథ్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.